జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 28-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 352 పేజీలు: 4 వెల : రూ.7

# రైస్ పుల్లింగ్ పేరిట.. బురిడీ!



శ్రీకాకుళం క్రైం/సరుబుజ్జిలి, మే 27 (వార్త): రైస్ పుల్లింగ్ పేరిట కొందరు కేటుగాళ్లు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలో సంచరిస్తున్నారు. జిల్లాకు చెందిన కొందరిని తమ ఉచ్చులోకి లాగి వారి సాయంతో అమాయక ప్రజలను టార్గెట్ చేస్తున్నారు. బియ్యపు గింజల్ని ఆకర్షించే లక్షణాలుండే లోహాన్ని చూపించి నమ్మకం కలిగిస్తున్నారు. ఈ లోహం ఇంట్లో ఉంచుకునే సిరిసంపదలు వస్తాయని నమ్మబలుకుతూ వారి నుంచి లక్షలకు లక్షలు దోచేస్తూ ఆ తర్వాత మకాం మార్చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ జిల్లాలో జరుగుతునే ఉన్నాయి. ఈ ముఠా సభ్యులు జిల్లాలో ఎక్కువగా వ్యాపారం చేసుకునే వారిని, ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాలకు చెందిన వారిని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారిని టార్గెట్‌గా చేసుకుంటున్నారు. వ్యాపారంలో నష్టపోయి, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న వారిని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఆశతో ఉన్న వారిని వెదికివెదికి మరీ పట్టుకుని, వారికి లోబర్చుకుని మోసపుచ్చుతున్నారు.. ఈ బ్యాచ్. ఈ ముఠా సభ్యుల బారిన పడి సర్వం కోల్పోయిన వారు జిల్లాలో చాలామంది ఉన్నప్పటికీ.. పరువు పోతుందని బయటకు చెప్పలేక, పోలీసులకు ఫిర్యాదు చేయలేక సైలెంట్‌గా ఉండిపోతున్నారు. ఇదే ఈ ముఠాకు వరంగా మారుతోంది. అయితే అక్షయపాత్ర, రైస్‌పుల్లింగ్ పేరిట ఓ ముఠాను సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస సమీపంలో పోలీసులు



సోమవారం మాటువేసి పట్టుకున్నారు. మూడు కార్లు, ఒక ఆటోలో వచ్చిన 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేపడుతున్నారు. వారి నుంచి రూ.5లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. 12 మందిని అరెస్టు చేశారు. తిరుపతి, హైదరాబాద్, తగరపువలస, ఇతర జిల్లాలకు చెందిన వారితో పాటు శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం

* అక్షయపాత్రతో మోసం * అమాయక ప్రజలే వారి టార్గెట్ * జిల్లాలో సంచరిస్తున్న ముఠాలు * ఓ బృందాన్ని పట్టుకున్న జిల్లా పోలీసులు * మూడు కార్లు, ఒక ఆటో స్వాధీనం * పోలీసుల అదుపులో 12 మంది * జిల్లావాసితో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన సభ్యులు * రూ.5లక్షలు నగదు పట్టివేత * విచారిస్తున్న పోలీసులు

కొచ్చెర్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ బృందంలో ఉన్నారు. ఒడిశా నుంచి నకిలీ అక్షయపాత్రను తీసుకొచ్చి రూ.లక్షల నగదును కొట్టేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం వీరి నుంచి పూర్తి వివరాలు సేకరించేందుకు పోలీసులు విచారణ చేపడుతున్నట్టు తెలిసింది.

### ఉపాధ్యాయుల బదిలీల
## దరఖాస్తుకు ముగిసిన గడువు

* గ్రేడ్-2 హెచ్‌ఎంల పదోన్నతి ప్రక్రియ ప్రారంభం

శ్రీకాకుళం, మే 27 (వార్త): ఉపాధ్యాయుల బదిలీల దరఖాస్తుకు మంగళవారం నాటికి గడువు ముగిసింది. మండల రిసోర్సు కార్యాలయాల్లో ఎంఈవోలు బృందం ఈ దరఖాస్తులు పరిశీలించిన పిదప తుది పరిశీలనకు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపిస్తారు. సుమారు 3700 మంది ఎస్జీటీలు బదిలీలకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. ఈ దరఖాస్తులను మరో విడత డీఈవో కార్యాలయంలో పరిశీలించి ఆన్‌లైన్‌లో ప్రాథమిక సీనియార్టీ జాబితాను ఉంచనున్నారు. దీనిపై వచ్చిన అభ్యంతరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బంది పరిశీలించి తుది సీనియార్టీ జాబితాను విడుదల చేస్తారు. కాగా, ఎంఈవోల నుంచి వచ్చిన దరఖాస్తులను పునఃపరిశీలన కోసం టెక్కలి, పలాస, శ్రీకాకుళం, పాలకొండ రెవెన్యూ డివిజన్ వారీగా కౌంటర్లను, స్పౌజ్, ప్రత్యేక కేటగిరి చెందిన దరఖాస్తులను పరిశీలన చేసేందుకు మరో మూడు బృందాలను ఏర్పాటు చేశారు. ఇక ఎస్ఏల నుంచి గ్రేడ్-2 హెచ్‌ఎంలుగా పదోన్నతికి అర్హులైన ఉపాధ్యాయుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 82 మంది వరకు గ్రేడ్-2 హెచ్‌ఎంలుగా పదోన్నతి పొందే అవకాశం ఉంది. గ్రేడ్-2 హెచ్‌ఎంల బదిలీ పక్రియ పూర్తయిన తరువాత ఉన్న ఖాళీలు ఆధారంగా పదోన్నతి పొందిన ఎస్ఏలకు గ్రేడ్-2 హెచ్‌ఎంలగా నియామక పత్రాలను అందజేయనున్నారు.

### మహానాడులో
## సిక్కోలు నేతలు

కడపలో నిర్వహిస్తున్న మహానాడులో సిక్కోలు నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుకు మహానాడు వేదిక నుంచి ప్రసంగించారు. శ్రీకాకుళం, పాతపట్నం, నరసన్నపేట, తదితర నియోజకవర్గాలకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మహానాడులో పాల్గొని సందడి చేశారు. రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి సైతం అనుచరులతో కలిసి మహానాడులో పాల్గొనడం కొసమెరుపు.

- వార్త, శ్రీకాకుళం



## వంద రోజుల హామీ గోవిందా..!



* పొలాన్ని తలపిస్తున్న రహదారి
* రోడ్డుపైనే వరినాట్లు వేసిన సిరుసువాడ గ్రామ మహిళలు, యువత
* వినూత్న నిరసన వ్యక్తం చేసిన గ్రామస్థులు

లోపలి పేజీల్లో..

## 29 నుంచి వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్రలు



**శ్రీకాకుళం, మే 27(వార్త):** కృషి విజ్ఞాన కేంద్రాల్లో ఈ నెల 29 నుంచి జూన్ 12వరకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్రలు నిర్వహించనున్నట్లు ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయ కర్త డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతి రోజూ మూడు గ్రామాల్లో యాత్ర ఉంటుందన్నారు. యాత్రల్లో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు ముఖాముఖి, ఖరీఫ్ సీజన్లో అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. వివిధ పంటలను సందర్శించి చీడపీడలను, ఇతర సమస్యలను గుర్తించి నివారణా మార్గాలను సూచించడం జరుగుతుందన్నారు. కొత్త సమస్యలకు పరిశోధన చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని కోరారు.

# డచ్ బిల్డింగ్‌లో యోగా ధ్యానం

**-ప్రముఖ చారిత్రక ప్రాంగణంలో**

**ఆకట్టుకున్న ప్రత్యేక శిబిరం**

**శ్రీకాకుళం, మే 27(వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర-2025' కింద శ్రీకాకుళం జిల్లాలో యోగా శిబిరం మంగళవారం ఉదయం చారిత్రక డచ్ బిల్డింగ్ ప్రాంగణంలో వైభవంగా జరిగింది. చారిత్రాత్మక నగరమైన శ్రీకాకుళం, కళింగులు, విజయనగర సామ్రాజ్యాల వారసత్వంతో కూడిన గొప్ప సాంస్కృతిక కేంద్రంగా పేరుగాంచింది. పురాతన దేవాలయాలు, సంప్రదాయ కళారూపాలు, దసరా వంటి పండుగలతో ఇక్కడి జీవితం ఉత్సాహంగా సాగుతుంది. వ్యవసాయం, తీరప్రాంత సౌందర్యం తో పాటు మతపరమైన సంప్రదాయాల సమ్మేళనం ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా చేస్తుంది. 17-18వ శతాబ్దాలలో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాణిజ్యానికి శ్రీకాకుళాన్ని కేంద్రంగా ఎంచుకుని నిర్మించిన డచ్ భవనం, యూరోపియన్-స్థానిక నిర్మాణ శైలుల మేళవింపుతో ఈ ప్రాంతంలో వాణిజ్య సంబంధాలు, వలస ప్రభావాన్ని గుర్తుచేస్తూ సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలిచింది. అలాంటి చోట ఈ యోగా శిబిరం నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెయ్యిమంది పాల్గొన్న ఈ మహా శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సారథ్యంలో అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించారు.

**ఆకట్టుకున్న పది బ్లాకుల్లో శిబిరం.. డెమో సెషన్**

వెయ్యిమంది హాజరయ్యేలా శిబిరాన్ని పది భాగాలుగా విభజించారు. ప్రతి బ్లాక్‌కు ఎదురుగా ఒక యోగా నిపుణుడు ప్రదర్శనలు ఇచ్చారు. ప్రధాన వేదికపై నైపుణ్యం కలిగిన యోగా గురువు ఆధ్వర్యంలో ప్రత్యేక డెమో సెషన్ నిర్వహించబడింది. మొత్తం 38 నుంచి 45 మంది యోగా ఇన్స్ట్రక్టర్లు శిబిరాన్ని విజయవంతంగా నడిపించారు.

**చారిత్రక ప్రాంగణానికి..**

**ఫ్లెక్సీలు, బ్యానర్లతో అలంకరణ**

డచ్ బిల్డింగ్‌కి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న నేపథ్యంలో ప్రాంగణాన్ని ఫ్లెక్సీలు, బ్యానర్లతో అలంకరించారు. తాగునీరు, అల్పాహారం, శానిటేషన్ వంటి సదుపాయాలు మున్సిపాలిటీ సమకూర్చింది.

**ప్రతి శాఖ నుంచి 100 మందికి పైగా హాజరు**

మున్సిపల్, ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలతో పాటు ప్రభుత్వ విభాగాల నుంచి వందలాది మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం పిలుపుమేరకు పెద్ద ఎత్తున ప్రజలు కూడా కార్యక్రమానికి తరలివచ్చారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ జగదీష్, సెట్ శ్రీ సీఈవో ప్రసాదరావు, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, డిఎంహెచ్వో అనిత, ఐసిడిఎస్ పిడి



శాంతి శ్రీ, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డి ఎస్ డి ఓ శ్రీధర్, పతంజలి యోగ ప్రతినిధి డి.చిన్నబాబు, మున్సిపల్ కమిషనర్ బివిడి ప్రసాద రావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నటుకుల మోహన్, పి రవికుమార్, డాక్టర్ రవి కుమార్, నూక సన్యాసిరావు, వైద్య అధికారి, సీతరాజు, కాంపౌండర్ జె చంద్రశేఖర రావు, యోగా గురువులు పి మురళి, తంగి స్వాతి, కల్పన, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి సందీప్, ఏ గాయత్రి, కే మురళీకృష్ణ పలు సంస్థల నుంచి యోగ శిక్షకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ధ్యానంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవాలు

**ఇచ్ఛాపురం, మే 27(వార్త):** స్థానిక గొల్ల వీధి సత్యసాయిబాబా మందిరం వద్ద ధ్యానంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో రెండవ రోజు దాసరి రాజు ఆధ్వర్యంలో వినాయక పూజ స్వస్తి వాచనం ,బ్రాహ్మణవరణ, అగ్ని ఆవాహన, సూర్య పూజ, వాస్తు పూజ, నవగ్రహ పూజ, విశ్వకర్మ పూజా కార్యక్రమాలు దాసరి నారాయణరావు దంపతులు,దక్కత గోపి దంపతులు, శ్రీనివాస్ దంపతులు, ముడియా లక్ష్మణ్ రావు దంపతులు,కాళ్ళ సంతోష్ దంపతులు, కరగాన కృష్ణమోహన్ దంపతుల చే పై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం నాయకుడు కాళ్ళ ధర్మారావు పర్యవేక్షణ చేశారు. అలానే జాడుపూడి నుండి చిన్న రెడ్డిస్వామి పర్యవేక్షించారు.జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటర్ తిప్పన దుర్యోధన సందర్శించారు కార్యక్రమంమొత్తం కమిటీ సభ్యులు జగదీష్.గాంధీ,రంగ,రామారావు,మేఘనాద్ రెడ్డి సమక్షంలో జరిగాయి.బుధవారం విగ్రహ ప్రతిష్ట ,అన్న ప్రసాదం కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపింది.

## శిరీషకు తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం



**పలాస, మే 27(వార్త):** జర్మనీ పర్యటనలో ఉన్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దంపతులు మంగళవారం కడప ఎయిర్పోర్ట్ లో తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. జర్మనీలో మినీ మహానాడు నిర్వహించే కార్యక్రమం కోసం పలాస ఎమ్మెల్యే దంపతులు జర్మనీ పర్యటన ఉన్నారు. తెలుగుదేశం పార్టీ జర్మనీ విభాగం నిర్వహించిన మినీ మహానాడులో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య అతిథిగా హాజరై మహానాడులో పాల్గొనేందుకు కడప చేరుకున్న ఆమెకు టీడీపీ శ్రేణులు మంగళవారం ఘన స్వాగతం పలికాయి. అక్కడ విజయవంతంగా మినీ మహానాడు ముగిసిన నేపథ్యంలో స్వదేశానికి ఆమె చేరుకున్నారు. కడపలో నిర్వహించే టిడిపిమహానాడు కోసం నేరుగా కడపకు చేరుకున్నారు. తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్యే దంపతులు గౌతు శిరీష, పలాస నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పిరుకోట్ల విఠల్, తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల సంతాప సభను అడ్డుకున్న పోలీసులు



**పలాస, మే 27(వార్త):** బొడ్డపాడులో మంగళవారం జరగాల్సిన 36వ అమరవీరుల సంతాప సభను కాశీబుగ్గ పోలీసులు భగ్నం చేశారు. తెల్లవారి ఏడుగంటలకు నిర్వాహకులు నిర్వహణ కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్న సమయంలో కాశీబుగ్గ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సూర్యనారాయణ తన సిబ్బంది తో అమరవీరుల మందిరము వద్దకు వచ్చి ఇక్కడ సభలు , నిరసనలు జరపరాదని నిర్వహుకులకు హెచ్చరించారు. కాశిబుగ్గ సబ్ డివిజన్ ఆఫీసర్ కి పర్మిషన్ అడిగేందుకు వెళతామని నిర్వహణ కారులు చెప్పడంతో వెళ్లి పర్మిషన్ తీసుకురండి అని సి ఐ సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సభా నిర్వహణ కమిటీ కాశిబుగ్గ డిఎస్పి కి కలిసి విషయాన్ని విన్నవించారు. డిఎస్పి వెంకట అప్పారావు మాట్లాడుతూ ఈ సమస్యను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సమాధానం రాకపోవడంతో మరల నిర్వహణ కమిటీ సభ్యులు బొడ్డపాడు అమరవీరుల మందిరము వద్దకు చేరుకున్నారు. అప్పటికే ఆయా గ్రామాల నుంచి ఉద్యమ అభిమానులు అమరవీరుల మందిరంలో కూర్చున్నారు. ఇంతలో నిర్వహణ కమిటీ సభ్యులు కాశీబుగ్గ నుంచి రావడంతో హాల్లో సమావేశం అయ్యేది సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సిఐ సూర్యనారాయణ తన సిబ్బందితో మందిరములోకి ప్రవేశించి ఇక్కడ ఎలాంటి సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరికలు జారీ చేస్తూ హాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి స్పందించిన నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కమిటీ సభ్యులుగా మాట్లాడుకుంటామని తమకు అవకాశం ఇవ్వమని సీఐ చెప్పినప్పటికీ ఆయన దానికి కుదరదన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మెమోరియల్ హాల్లోను సభకు వచ్చే వారిని నిర్వహణ కమిటీ సభ్యులను బయటకు వెళ్లాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అమరవీరుల మందిరానికి తలుపులు వేశారు. దీంతో నిర్వహణ కమిటీ వెనుదిరిగింది. సభను వాయిదా వేసుకున్నట్లు నిర్వహణ కమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పీ.ప్రసాద్, తాండ్ర ప్రకాష్, వంకల మాధవరావు, జుత్తు వీరాస్వామి, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకులు జోగి కోదండ ము, దాసరి శ్రీరాములు, తామాడ త్రి లోచన రావు, పిఓడబ్ల్యు నాయకురాలు పోతనపల్లి కుసుమ, రెయ్యి అరుణ, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేసు, పీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెల ధర్మారావు, కార్మిక నాయకుడు మద్దెల రామారావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు, కుత్తుమ దుష్యంత్, ప్రజాకళా మండలి రాష్ట్ర నాయకుడు కోరాయి నీలకంఠం, తదితరులతో పాటు హాజరయ్యారు.

**36 ఏళ్ల తర్వాత ఆగిన సభ**

శ్రీకాకుళ నక్సల్ బరి సాయుధ పోరాటంలో మృతి చెందిన అమరవీరుల కోసం బొడ్డపాడు లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక మందిరం వద్ద ప్రతి సంవత్సరం మే 27న తేదీన అమరవీరుల సంస్కరణ సభ జరుగుతుండేది. ఈ సభ గ్రామస్తులు సహకారంతో అన్ని విప్లవ పార్టీలు సహాయంతో ఈ సభ జరుగుతుండేది. ఉద్ధానములో పీపుల్స్ వార్ పార్టీ ఉద్యమం తీవ్రంగా ఉద్యమాలు ఉన్నప్పుడు కూడా ఇక్కడ అమరవీరుల సంస్మరణ సభ ఆగలేదు. 36 ఏళ్ల తర్వాత ఈనాటి మే 27న జరగాల్సిన అమరవీరుల స్మారక సభను పోలీసులు ఆదేశాలు మేరకు వాయిదా పడడం ఇక్కడ పెద్ద చర్చనీయాంశంగా మారిందనీ చెప్పకు తప్పదు.


## యువత క్రీడల్లో రాణించాలి

**బూర్జ, మే 27(వార్త):**యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం అన్నారు. విద్యాలయాలకు సెలవులు కారణంగా యువకులు చెడుమార్గం వైపు నడవకుండా క్రికెట్, వాలీబాల్,ఖోఖో, చెస్ వంటి క్రీడలవైపు దృష్టి సారించాలని తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని అన్నారు.ఈ సందర్భంగా మదనాపురం గ్రామంలోని జనసైనికులకు క్రికెట్ బ్యాట్ లను అందజేశారు.క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలోనూ, నూతన ఉత్సాహంతో విద్యలో రాణించడంలో తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగ అవకాశాల కల్పనలోనూ ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ఈ సందర్భంగా కొల్ల జయరాం తెలియజేశారు.



# టెక్కలి ఆర్టీసీ డిపో సేవలు భేష్

**టెక్కలి, మే 27(వార్త):** ప్రజా రవాణా శాఖ టెక్కలి డిపో సేవలు బాగున్నాయని, టెక్కలి డిపో విజయనగరం జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానంలో ఉండి ఉత్తమ ఫలితాలు అందిస్తుందని విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్. బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం రీజనల్ మేనేజర్ ఎ. విజయ్ కుమార్, ఆర్టీసీ సరుకు రవాణా సహాయకు మేనేజర్ దివ్య కలసి టెక్కలి డిపోని సందర్శించారు. నందిగాం, టెక్కలి బస్ కాంప్లెక్స్ లను సందర్శించిన అనంతరం ఉద్యో గులు, సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో పరిధిలో అన్ని విభాగాల సిబ్బంది ఉత్తమ పనితీరు అందిస్తున్నారని, రాబోయే రోజులలో ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రయాణికుల మన్ననలు పొందడంతో పాటు సంస్థకు మంచి పేరు తేవాలని సూచించారు. కండక్టర్ పీవీకే రాజు,యస్ రాజులకు ప్రశంస పత్రాలను అందించారు, అలాగే ఆర్టీసీ పార్సెల్ సర్వీసును ప్రోత్సహించి అత్యధిక బుకింగ్ లను బుక్ చేసిన వినియోగదారులైన టెక్కలి నుండి మధు, నరసన్నపేట నుండి సచిన్ స్పోర్ట్స్ అధినేత సుగుణ కుమార్ లకు ప్రశంసాపత్రాలను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డిపో మేనేజర్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మీడియా క్రికెట్ టీమ్ నేడు ఎంపిక

**శ్రీకాకుళం, మే 27(వార్త):** వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న జర్నలిస్టు జట్టు ఎంపిక ఈ నెల 28న ఉదయం ఏడు గంటలకు ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగనున్నట్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, మీడియా జేఏసీ కన్వీనర్ ఎస్.జోగినాయుడు, జాప్ అధ్యక్షుడు జి. షన్ముఖరావు, టీమ్ మేనేజర్ పక్కి వేణు తెలిపారు. అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు క్రికెట్ శిక్షకుల సమక్షంలో ఎంపిక జరుగుతాయని, ఆసక్తి ఉన్నవారంతా ఈ నెల 28న ఉదయం ఏడు గంటలకు ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకోవాలని పేర్కొన్నారు.



## నేరాల కట్టడికి డ్రోన్ కెమెరాల నిఘా

**శ్రీకాకుళం, మే 27(వార్త):** బహిరంగంగా మద్యం, గంజాయి సేవించడం, వినియోగం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు, నేరాలు కట్టడికి శ్రీకాకుళం గ్రామీణ శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎస్పి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోవింద పురం,సిద్ది పేట, పాత్రని వలస, తండేవలస తో పాటు పలు గ్రామీణ ప్రదేశాలలోతో ఆయా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన ఇల్లు, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగం,పేకాట,ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు.

## డీలర్లు సరకులు సక్రమంగా అందజేయాలి



**మందస, మే 27(వార్త):** మందస మండలంలోని రేషన్ డిపోల డీలర్లు ప్రజలకు సక్రమంగా సేవలు అందించాలని మందస నూతన తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ అన్నారు. మండలంలోని 65 ఎఫ్ పీ షాప్ డీలర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతో రేషన్ డిపో డీలర్లు జూన్ ఒకటో తేదీ నుంచి డిపోల ద్వారా వినియోగదారులకు సక్రమంగా సరకులు అందించాలన్నారు. రేషన్ డిపో డీలర్లు సమయపాలన పాటించాలని, డిపోలు ముందు సరకుల రేట్ల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిపో పరిధిలో ని వినియోగదారులందరికీ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరకులను సక్రమంగా సరఫరా చేయాలని కోరారు. రేషన్ డిపోలు నిర్వహిస్తున్న డీలర్లు ఎటువంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. ప్రతి నెలా రేషన్ సరకులకు డీడీలు సకాలంలో అందజేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, సివిల్ సప్లై ఉద్యోగులు పాల్గొన్నారు.

**తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించిన డీలర్లు**

మందస తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మిస్క శ్రీకాంత్‌ను రేషన్ డిపో డీలర్లు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలను అందజేసి, దుశ్శాలువలతో అభినందించారు. సంఘం ప్రతినిధులు ఎరుకోల సత్యన్నారాయణ మూర్తి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి సీతారాముల ఆలయ ప్రతిష్ఠ

**మెళియాపుట్టి, మే 27(వార్త):** గుడ్డిభద్ర గ్రామంలో సీతారామ ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఈ నెల 29 నుంచి 31 తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 29 తేదీన విఘ్నేశ్వర పూజా కార్యక్రమంతో ప్రారంభమై శోభయాత్ర, పుణ్యాహవచనం, దీక్షరాదణ, అఖండ దీపస్థాపన, అగ్నిప్రతిష్ట అంకురార్పణ తదితర కార్యక్రమాలును నిర్వహించనున్నట్లు తెలిపారు. 30తేదీన శుక్రవారం నాడు విశేషహోమాలు, వేదస్వస్తి మంత్రం పుష్పం, కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 31 తేదీన శనివారం నాడు ప్రాణప్రతిష్ట, కుంభవాహన సేవ, శాంతి హోమలను నిర్వహించనున్నట్లు పండితులు తెలిపారన్నారు. చుట్టుపక్కల ప్రజానీకం ప్రతిఒక్కరూ రాములోరి విగ్రహప్రతిష్ట మహోత్సవానికి తరలివచ్చి స్వామి వారి నిజరూపాన్ని తిలకించి పులకించాలని, ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిష్టమహోత్సవ కార్యక్రమాల అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనట్లు తెలిపారు. భక్తులు ఏవన్మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.



# యోగ సాధనతో ఆరోగ్యం, అభివృద్ధి




**ఎచ్చెర్ల, మే 27(వార్త):** సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం, ధ్యానం సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్, రజని అన్నారు. యోగాంధ్ర 2025 లో భాగంగా మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో యోగ విద్యపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. విశ్వవిద్యాలయం యోగా ఫిట్నెస్ మేనేజ్మెంట్ విభాగం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీచాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్. రజని మాట్లాడుతూ దైనందిన జీవితంలో అనేక వత్తిడులతో ప్రతి ఒక్కరూ జీవనం కొనసాగించాల్సి వస్తుందన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలను సమర్ధంగా అధిగమించేందుకు శారీరక, మానసిక ఆరోగ్యం పెంపుదించుకోవడానికి యోగ సాధన ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. రోజువారీ జీవితంలో యోగ సాధన భాగంగా చేసుకున్న వారికి ఇది సాధ్యపడుతుందన్నారు. పురాతన కాలం నుంచి దేశ సంస్కృతిలో భాగంగా వస్తున్న యోగ విద్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి, విదేశాల్లో కూడా యోగ విద్యకు విస్తృత ప్రచారం కల్పించాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, వర్సిటీ ఉద్యోగులే కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం ద్వారా ప్రయోజనం పొందాలన్నారు. యోగ సాధన శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసికంగా దృడంగా తయారు కావడానికి ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. దేశంలో ఆరోగ్యకరమైన, శక్తి వంతమైన సమాజ నిర్మాణానికి యోగ సాధన, ధ్యానం ఉపయోగపడతాయన్నారు. దైనందిన జీవితంలో యోగ, ధ్యానం సాధన చేసేందుకు ప్రతి ఒక్కరూ కొంత సమయం కేటాయించాలని ఆమె కోరారు. విశ్వవిద్యాలయం సైన్స్ , ఇంజినీరింగ్ కళాశాల నుంచి ప్రారంభమై, పరిపాలన భవనం మీదుగా వర్సిటీ మెయిన్ గేట్ వరకు యోగాంధ్ర అవగాహన ర్యాలీ కొనసాగింది.. విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఆర్ట్స్, కామర్స్, లా అండ్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనురాధ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ భాస్కర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్, రాజశేఖరరావు, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కె. సామ్రాజ్య లక్ష్మి, ఎన్ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి. వనజ, యోగా విభాగం సమన్వయకర్త కె.వి.ఎన్. మూర్తి, యోగా విభాగం ఆధ్యాపకులు డాక్టర్ కె.తారక రామారావు, డాక్టర్ వి. అరుణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పోలీసు జాగిలంతో విస్తృత సోదాలు










**శ్రీకాకుళం, మే 27(వార్త):** శ్రీకాకుళంలో గంజాయి వంటి మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలు అక్రమ నిల్వలు, రవాణాని అరికట్టే చర్యలు లో భాగంగా మంగళవారం ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై వారి పరిధిలో ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఆవరణంలో పోలీసు జాగిలంతో అనుమానిత ప్రదేశాలు, కాంప్లెక్స్ పరిసరాలలో పార్సిల్ సర్వీస్,దుకాణాలు, వాహనాలు తనిఖీలు చేపట్టి, అనుమానం ఉన్న ప్రయాణికులు లగేజి బ్యాగల్ క్షుణ్ణంగా పరిశీలించారు.

గంజాయి,ఇతర మత్తు పదార్థాలు, నిషేధిత పేలుడు పదార్థాలు అక్రమ రవాణా, నిల్వలను గుర్తించేందుకు సోదాలు నిర్వహించి పటిష్టమైన చర్యలు చేపట్టారు.

# ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి

**-జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భవాని**

**మెళియాపుట్టి, మే 27(వార్త):** మారుమూల పల్లెలు, గిరిజన కొండ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ కోరికాన భవాని అన్నారు.

మెళియాపుట్టి మండలం కేరసింగి, గూడ తదితర గ్రామాలలో మంగళవారం నాడు పర్యటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిమెంట్ రోడ్లు వేసిన గాని ఇంకా అసంపూర్తి నిర్మాణంతోటే ఉన్నాయని, అలాగే త్రాగునీటి సమస్యతో పాటు దూర దృష్టి లేకుండా గ్రామంలో వీధి మధ్యలో విద్యుత్ స్తంభాలు వేయటంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నామని, సిమెంట్ రోడ్లు లేకపోవడం, ఉన్న పాఠశాల భవనము మరమ్మతులకు గురవడం, త్రాగునీటి బావికి ప్లాట్ఫారం ఏర్పాటు చేయమని, అలాగే ప్రభుత్వం కొత్తగా మరల డీలర్ల వ్యవస్థని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఎండీయూ ఆపరేటర్ల ద్వారా వాహనంపై వచ్చి తమకు నిత్యవసర సరుకులను అందించే వారిని మార్చనున్న కొత్త విధానం వల్ల ట్లు వల్ల మరల మేము కొండ దిగు భాగానికి వచ్చి నిత్యవసర సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిన దృశ్య అలా కాకుండా ఎప్పటివలె వాహనాలపై నిత్యవసర సరుకులు మాకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కృషి చేయాలని తదితర అనేక సమస్యలపై జనసేన పార్టీ నాయకురాలు కొరికాన భవానికి గిరిజన గ్రామస్తులు వినిపించుకున్నారు. గిరిజన గ్రామస్తులు తెలియజేసే ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దుక్క బాలరాజు, నక్క క్రాంతి కుమార్, శిస్తు వినోద్ కుమార్, చందనగిరి రాజు, చందనగిరి కళ్యాణ్, విజయ్ కుమార్, సత్యనారాయణ రాథో, మణిక శ్రీను , తలగాపు నవీన్, మధుసూదనరావు, పిట్ట చంద్రశేఖర్, గుమ్మడి హరికృష్ణ యువకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## ఆదిత్యుని హుండీ ఆదాయం రూ.81.84లక్షలు

**శ్రీకాకుళం, మే 27(వార్త):** ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామివారి హుండీలు మంగళవారం లెక్కించగా రూ.81,84,890లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆలయ అనివెట్టి మండపంలో శ్రీ హరి సేవా, సత్యసాయి సేవ సమితి, శ్రీవారి సేవ సమితి వారితో లెక్కింపు జరిపామన్నారు. విదేశీ మారక ద్రవ్యం నోట్ల రూపేణా ఒమెన్-1/2రియాల్, నేపాల్ రాష్ట్ర బ్యాంక్-10, స్విరైజెస్ రిక్స్ బ్యాంక్-20 , యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా డాలర్లు 12 వచ్చాయని తెలిపారు. కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా దేవదాయ శాఖ అధికారి ప్రసాద్ పట్నాయక్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఆమదాలవలస గ్రూప్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి తమ్మినేని రవి, టెక్కలి ఈవో గురునాథం, ఉమారుద్ర కోటేశ్వర స్వామి దేవాలయం ఈవో సుకన్య, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.





# వంద రోజుల హామీ గోవిందా..!

*అధ్వానంగా ఉన్న సిరుసువాడ రహదారి
*పొలాన్ని తలపిస్తున్న వైనం
* వందరోజుల్లో రోడ్డు వేస్తానన్న హామీని విస్మరించిన ఎమ్మెల్యే
*గెలిచి ఏడాదైనా పట్టించుకోని మామిడి
*ఇచ్చిన మాట కు ఓట్లు వేసి గెలిపించామంటున్న గ్రామస్థులు
*ఇప్పటికైనా స్పందించాలని వేడుకోలు
*బురదలోనే నిరసన తెలిసిన ఆ గ్రామ యువత

**కొత్తూరు, మే 27 (వార్త):** ఎమ్మెల్యే గారు మీకు ఇచ్చిన మాటప్రకారం ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించాం. మరి మా ఊరికి 100 రోజులలో వేస్తానన్న రహదారి ఎక్కడా...కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ అంటున్నారు కానీ మా గ్రామానికి, మాకు మాత్రం ఇంకా దశ రాకుండా అడ్డుపడుతున్నది ఎవరు..? ఇదిగో మేము వచ్చాము మీ గ్రామాలలోని రహదారులన్నీ బాగుచేసేస్తాం అంటూ ఆ గ్రామ ప్రజలకు కొన్ని దశాబ్దాల నుంచి మాట ఇస్తూ మాట మారుస్తూ ఇక్కడి ప్రజలను రాజకీయ నాయకులు నమ్మించి మోసం చేస్తూనే ఉన్నారు. ఇక ఈ నాయకుల మాటలకు విసిగి పోయినా సిరుసువాడ గ్రామ యువత పెద్దఎత్తున మంగళవారం ఆ ఊరికి వెళ్లే ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించారు. రోడ్డుపైనే నాట్లు వేసి, కాగితపు పడవలు వేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొందరు యువకులు మాట్లాడుతూ 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు మా గ్రామానికి ఓట్లు కోసం వచ్చిన వివిధ పార్టీల నాయకులు ఎందరు వచ్చిన ఎవరిని కాదని మా గ్రామం మొత్తం స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెంటే నిలిచారన్నారు. నేను గెలిచిన వెంటనే 100 రోజులలో ఈ గ్రామ రహదారిని నిర్మిస్తామని మామిడి గోవిందరావు మాట ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల క్రితం ఘనంగా శంకుస్థాపన కూడా చేశారని, ఇప్పటి వరక నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా మట్టిని తవ్వేయడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి మొత్తం బురదమయమైందన్నారు. పొలమేదో రహదారేదో తెలియకుండా పోయినదని విమర్శించారు. వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయని, పాదచారులు నడిచివెళ్లలేని స్థితిలో ఈ రోడ్డు ఉందన్నారు. ఇకనైనా స్పందించి సిరుసువాడ - కుంటిభద్ర గ్రామాల రహదారి నిర్మానం జరిగేలా చూడాలని సిరుసువాడ గ్రామ యువత కోరుతున్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546